జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 30-4-2025 పేజీలు : 6

# నీట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

### డీఆర్వో వెంకటేశ్వర్లు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్‌ను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నీట్ నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యూజీ పరీక్ష రాసే 2,975 మంది విద్యార్థుల కోసం ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మే 4న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లో అనుమతిస్తామని తెలిపారు. మధ్యాహ్నం 1:30కు గేట్ మూసి వేస్తారని, 1:40 గంటలలోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకుని పరీక్ష హాల్‌కు చేరుకోవాలని సూచించారు. పరీక్ష మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని తెలిపారు. సమావేశంలో నీట్ జిల్లా కో-ఆర్డినేటర్ పంకజ్‌కుమార్, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, పాల్గొన్నారు.

**కరీంననగర్, ఏప్రిల్ 29 :** రాష్ట్రంలో రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం తాజాగా పంటల బీమా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సందర్భంగా పంట బీమా అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని నెరవేర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత బుధవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంటల బీమా కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో రైతులు సంతోషిస్తున్నారు. వ్యవసాయం పూర్తిగా ప్రకృతి మీదే ఆధారపడి ఉండటంతో బీమా తప్పనిసరిగా భావిస్తున్నారు. సాంకేతిక ఆధారంగా పంటల దిగుబడి అంచనాల రూపకల్పన, నష్టం జరిగే ప్రాంతాల వర్గీకరణ తయారీకి అధికారులు సిద్ధమయ్యారు. సాధారణంగా వానాకాలంలో సాగుచేసే పంటలకు బీమా ఉంటుంది. కానీ ప్రస్తుతం వానాకాలం, యాసంగిలో సాగుచేసే అన్నిరకాల ప్రధాన పంటలకు బీమా వర్తించేలా ప్రణాళిక రచిస్తున్నారు.



# పంటల బీమా పునరుద్ధరణకు కసరత్తు

6 లో..

- వానాకాలం నుంచి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన - ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం - రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



6 లో..

కోనరావుపేట:ఏప్రిల్.(ప్రజా జ్యోతి) మండలంలోని నిజామాబాద్ గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న విప్ కలెక్టర్ భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు కోనరావుపేట మండలం నిజామాబాద్ రైతువేదికలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును నిర్వహించారు.

### జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన

# కలెక్టర్ కోయ శ్రీ హర్ష



5 లో..

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు

## మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ




చొప్పదండి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):
ధార్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు, దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం, దాతల ముఖ్య ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకే సవరణ బిల్లు- 2025 ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు.ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన సంస్థ గా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డు ఆధీనంలో మన దేశంలోని రాష్ట్ర రాజధానులు, పట్టణాలతో సహా మెట్రో నగరాలతో సహా సుమారుగా 39 లక్షల ఎకరాల భూమి ఉందని అన్నారు. కనీసం ఒక్కో ఎకరానికి 500 రూపాయల ఆదాయం కూడా సమకూరడం లేదని, వక్ఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఆదాయం కేవలం వక్ఫ్ బోర్డు మెంబర్ల ఆధీనంలో ఉందని అన్నారు. హిందూ దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయం ఏ విధంగా అయితే దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందో అదే విధంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల వివరణ ఆదాయం కేవలం సంక్షేమ కార్యక్రమాలకు అనగా విద్య వైద్యం స్త్రీ శిశు సంక్షేమం కార్యక్రమాలకు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకువచ్చిందని తెలిపారు. సవరణ బిల్లును సమర్థిస్తూ దేశంలోని ముస్లిం మత పెద్దలు సైతం భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిసి అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ సవరణ బిల్లు ముఖ్య ఉద్దేశం దేశంలోని పేద మైనార్టీ ప్రజల అభివృద్ధి కొరకేనని వివరించారు.భారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల ఇంచార్జ్ ముత్యాల జగన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిటిసి తోట కోటేష్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, శ్రీపాద రవి, దొంతి సారపు సంపత్ , ముని కుక్కల అంజయ్య, జక్కుల అంజయ్య, దయ్యాల శేఖర్ దూస చిరంజీవి, గుండె వెంకటేష్ ,మొగిలి శంకర్, మహేష్ ,రాజు, కదారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కోసం రోడ్డుపై బైఠాయించిన మహిళలు

**న్యాయం చేయాలంటూ వాటర్ ట్యాంక్ ఎక్కేందుకు యత్నం**

**పోలీసుల రంగ ప్రవేశం తో సద్దుమణిగిన ధర్నా**

ఇల్లందకుంట,ఏప్రిల్29, (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అనర్హులకు ఇండ్లను కేటాయించారని మహిళలు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేసిన ఘటన ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో చోటు చేసుకుంది.. సిరిసేడు బస్ స్టాండ్ కూడలిలో మహిళలు పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేశారు దీంతో వాహనాలు 30 నిమిషాల పాటు ఎక్కడికక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది.. మహిళలు ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కాకుండా స్థిరాస్తులు ఉన్న వ్యవసాయ భూములు ఉన్న కొంతమందికి ఇందిరమ్మ ఇండ్లని ఎంపిక చేశారని కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ కార్యకర్తలకు దగ్గర ఉన్నటువంటి బంధుమిత్రులకు వారికి అర్హత లేకుండా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేశారని, తమకు ఉండడానికి ఇల్లు లేక చుట్టూ పరదాలు కట్టుకొని గత 10 సంవత్సరాలు గా నివసిస్తున్నామని అయినా కూడా మాకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు ఎంత చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు..కొంతమంది డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లలో పేర్లు నమోదు చేశారని ఆరోపించారు.. రోడ్డు పై ధర్నా చేసే విషయం తెలుసుకున్న ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమా పోలీస్ బలగాలను సంఘటన స్థలానికి పంపగా పోలీసులు రంగ



ప్రవేశం చేసి మహిళలని రోడ్డుపై నుండి తొలగించే ప్రయత్నం చేశారు.. దీంతో మరింత మండిపడ్డ మహిళలు అనర్హులకు ఎట్లా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తారని మాకు న్యాయం జరిగేంతవరకు ఈ ధర్నా నుండి పక్కకు తొలిగేది లేదని పోలీసులతో వాగ్వివాదం చేశారు.. ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు చేసేదేమీ లేక మహిళా పోలీసులతో మహిళలను రోడ్డుపై నుంచి పక్కకు తీసుకువచ్చారు.. దీంతో కొంతమంది మహిళలు గ్రామపంచాయతీ పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ ని భోగం రాజమాని, స్వప్న అనే మహిళలు ఎక్కేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు వాటర్ ట్యాంక్ నుండి కిందికి దింపేందుకు ప్రయత్నం చేశారు.. తమకు ఎంపీడీవో కలెక్టర్ వచ్చి న్యాయం చేసే వరకు ట్యాంక్ దిగవమని వాదించగా పోలీసులు సర్ది చెప్పి వారిని కిందికి దించారు.. ఈ ధర్నా కార్యక్రమంలో మహంకాళి రమ, రాజమణి, స్వప్న, సారక్క, ధర్మేందర్, పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న ను అవమానపరిచిన ప్రైవేట్ హాస్పటల్ యజమానీ

**తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపిన ప్రాథమిక హాస్పిటల్ వైద్యులు..**

ముత్తారం ఏప్రిల్ ,29 ( ప్రజాజ్యోతి)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మీద జరిగిన దాడిని ఖండించి నిరసన తెలిపిన మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మరియు సిబ్బంది ఇటీవలె జిల్లాలోని ప్రైవేటు హాస్పిటల్స్ లో ఏలాంటి పర్మిషన్స్ లేకుండా నిర్వహిస్తున్న స్కాన్ సెంటర్స్ ను పర్మిషన్ తీసుకోవాల్సిందని ఆదేశించిన సందర్భంలో జిల్లా



వైద్యాధికారినీ అగౌరపరుస్తూ ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బంది చేసిన తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలను ఖండిస్తూ, అక్రమంగా స్కానింగ్ సెంటర్లు మరియు హద్దు అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు హాస్పిటల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం

కొనరావుపేట: ఏప్రిల్.29 (ప్రజాజ్యోతి)
14 సంవత్సరాల లోపు బాల బాలికలకు కబడ్డీలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నామని ఫిజికల్ డైరెక్టర్ వేణు ఒక ప్రకటనలో తెలిపారు కబడ్డీలో ఉచిత శిక్షణ ఉదయం 6 గంటల నుండి 8 వరకుసాయంత్రం 5 నుండి 7గంటల వరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ధర్మారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్లో ఉచిత ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు ఆసక్తిగల క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలనిఅన్నారు.

# ఇందిరమ్మ ఇల్లా,బాత్రూమా?

చొప్పదండి, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):



చొప్పదండి మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో కడుతున్న నమూనా ఇందిరమ్మ ఇల్లు ఒక పెద్ద బాత్రూం అంత ఉండటం శోచనీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి ఒక ప్రకటనలో విమర్శించారు. ఒక్కొక్కరూ అద్దాల మేడలు కడుతున్న ఈ రోజుల్లో పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇలా ఉండడం భావ్యం కాదన్నారు. ఇలాంటి ఇల్లు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని అన్నారు.

# ఇల్లందకుంటలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా క్రొవ్వొత్తుల ర్యాలీ

ఇల్లందకుంట,ఏప్రిల్29( ప్రజాజ్యోతి):



ఇల్లందకుంట లో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో భారత సామాన్య పౌరులపై జరిగిన దాడికి నిరసనగా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. పహల్గాం ఉగ్రవాద దాడి పిరికిపంద చర్యగా భావిస్తున్నాం. పహల్గాం ఉగ్రవాద దాడి మానవత్వంపై చేసిన దాడి, మానవుల రూపంలో ఉన్న మృగాలు చేసిన దాడిగా తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఈ దాడులు మళ్లీ చేసే ఆలోచన వస్తేనే పాకిస్తాన్ కి వెన్నులో వణుకు పుట్టే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఆ ఉగ్రవాద మూకలను వెంటనే గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కి తగిన బుద్ధి చెప్పాలని కేంద్రం ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత పౌరులంతా ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో గడ్డి గోవర్ధన్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, గైకోటి రాజు, గందం రవీందర్, పుట్ట శ్రవణ్, రాజేష్, ప్రవీణ్, ఎర్రబాటి శ్రీవకృష్ణ, నికిల్, హరికృష్ణ, సదానందం, నరసయ్య, సాయి, వీరన్న కారింగుల రాజేందర్ తోడేటి మధుకర్ జంపాల రితీష్ మల్లేష్ ఆరెల్లి కొమురయ్య దార రవీందర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# సిరిసేడులో చెక్ పోస్ట్ ఏర్పాటు

ఇల్లందకుంట,ఏప్రిల్29( ప్రజాజ్యోతి):



ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ శివారులో ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు, చెక్ పోస్ట్ ని ను ఏర్పాటు చేసి వాహనాలని చెక్ చేసి పంపించారు.... తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి పాఠశాలల్లో పనిచేసే టీచర్లు, ఆయాలు వారి జీతాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్ లని పెంచడానికి మంత్రి సీతక్క ములుగు క్యాంపు కార్యాలయాన్ని, ఇంటిని ముట్టడించడానికి సోమవారం అంగన్వాడి టీచర్లు పిలుపునిచ్చిన నేపథ్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.

# పెద్దపల్లిలో బంద్ ప్రశాంతం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి),**




ఏప్రిల్ 29: కాశ్మీర్ రాష్ట్రంలో అనంత నాగు జిల్లా పహల్గాం గ్రామంలో సాధారణ పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది పౌరులను హత్యలకు నిరసనగా మంగళవారంఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బందును నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు, పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వారు మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ ప ప్రశాంతంగా బంధుని పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాడిలో గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సోదర భావంతో శాంతియుతంగా జీవించే భారతదేశంలో తీవ్రవాదానికి స్థానం లేదు తీవ్రవాదాన్ని అణిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా మా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందని తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ బందుకు సహకరించిన పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న వివిధ యూనియన్ సభ్యులకు ప్రతి షాప్ యజమానికి కూరగాయల మార్కెట్ పెద్దపల్లి ఆటో ఓనర్లకు ఆటో యూనియన్ కు లారీ యజమానులకు వ్యాన్ యజమానులకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు సహకరించిన సంఘాలకు చాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కృతజ్ఞతలు తెలిపారు

## మత్తు పదార్థాలపై,సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వీర్నపల్లి ఏప్రిల్ 29( ప్రజా జ్యోతి)**

మంగళవారం రోజున వీర్నపల్లి పోలీస్ స్టేషన్లను సందర్శించి స్టేషన్ల పరిసరాలు,పలు స్టేషన్ రికార్డులు,పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల వివరాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు,స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడు.....పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని, చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు.పెట్రోలింగ్ సమయంలో తప్పని సరిగా రౌడీ,హిస్టరీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలని,మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.అధికారులకు,సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారుఎస్పి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ ఎల్లగౌడ్, సిబ్బంది లచ్చయ్య, బాబు,సతయ్య, రియాజ్ ఉన్నారు.

# తెలంగాణ ప్రజలను మరో మారు మోసం కేసీఆర్

**కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల రాజు**



**జమ్మికుంట, ఏప్రిల్29( ప్రజాజ్యోతి ):**


తెలంగాణ ప్రజలను మరో మారు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆరోపించారు.. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబాల రాజు మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన భారత రాష్ట్ర సమితి 25 రజకోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు నష్టం చేస్తుందని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని మభ్య పెట్టే మాటలు మళ్ళీ చెబుతున్నారని మండిపడ్డారు.. భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితునికి మూడెకరాల భూమి దళితున్ని ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు వాళ్లకు నెలకు 5000 రూపాయలు అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా నేరెళ్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక అడ్డుపైన దళిత యువకులను చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినారు మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడుగుతే సంకెళ్లు లేచి జైలుకు పంపించిన చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు మరియు దళిత గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం వెంచర్లు పెట్టుకొని వారి పొట్ట కొట్టి నాన్న ఇబ్బందులు చరిత్ర వారిది బిఆర్ఎస్ నాయకులదే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకం తో పాటు సెల్ఫ్ డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం లోన్స్, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం రైతు సోదరులు పండించిన సన్నాఫ్ వడ్లకు క్వింటాలకు 500 బోనస్ అందిస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా వైద్యాధికారిపై పెట్టిన అక్రమ కేసు వెంటనే

# ఉపసంహరించుకోకపోతే ఆందోళన చేపడతాం

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు**




**సుల్తానాబాద్, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):**

జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న పై ఓ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోకపోతే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్ని చేపడతామని ధర్మ సమాజ్ పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ జిల్లా నాయకులు ఏ దుల్ల శంకరయ్య సుల్తానాబాద్ మున్సిపల్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు ఆషాడపు ముఖేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించి అనుమతి లేని స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేస్తే, జిల్లా వైద్య అధికారి అన్న ప్రసన్న పై ఆసుపత్రి యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా జిల్లా వైద్యాధికారిపై అక్రమంగా కేసు నమోదు చేయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. జిల్లా అధికారి గా తాను విధి నిర్వహణలో అన్ని ఆసుపత్రులను సందర్శించే అధికారం ఉందని, జిల్లాలో విచ్చలవిలుగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహించడం, అనుమతి లేకుండానే అల్ట్రా స్కానింగ్ వంటి యంత్రాలను వాడడంతో పేద ప్రజలపై ఎంతో భారం పడుతుందని ఆరోపించారు. ఉన్నతమైన జిల్లా వైద్యాధికారి పైనే ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడం పట్ల ప్రభుత్వ అధికారులపై వారికి ఉన్నటువంటి చిత్తశుద్ధి అర్థం అవుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవినీతి అవకతవకతలు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంటుంది అని అందుకే వారు అన్ని ఆసుపత్రులను తనిఖీ చేసి లోపాలను సరిదిద్దుతారని తెలిపారు. కానీ ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం సిండికేట్ గా మారి ఎ లాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే పరీక్షల పేరుతో వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అలాంటి ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు చేస్తే జీర్ణించుకోలేని సిండికేట్ గా మారిన ప్రైవేటు ఆసుపత్రిలో యాజమాన్యం ఏకంగా జిల్లా అధికారి పైనే అక్రమ కేసు నమోదు చేయడం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న పై పెట్టిన అక్రమ కేసును వెంటనే విరమించుకొని క్షమాపణ చెప్పాలని లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ నేతలు ఆవునూరి సతీష్ కుమార్, ఏ దుళ్ళ శంకరయ్య, ఆశాడపు ముఖేష్ హెచ్చరించారు. జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు రక్షణ కల్పించాలని అప్పుడే వారు తమ యొక్క విధిని సక్రమంగా నిర్వర్తించుటకు వీలుంటుందని వారు పేర్కొన్నారు.

# కేసీఆర్‌కు నైతిక హక్కు లేదు

**- జీర్ణించుకోలేక కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం**

**- త్వరలో బిఆర్ఎస్ కనుమరుగు - కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు**




**గోదావరిఖని , ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేదని ఆ పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ అన్నారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని అసెంబ్లీలో ప్రకటించిన కేసీఆర్ ఇప్పుడు విలన్ గా చిత్రికరించడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఇటీవల టిఆర్ఎస్ నిర్వహించిన సభ కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే ధ్యేయంగా నిర్వహించారని,ఓటమిని జీర్ణించుకోలేని కెసిఆర్ తమ పార్టీపై అక్కసను వెళ్లే గక్కారని తెలిపారు.25 ఏళ్లలో టిఆర్ఎస్ చేసిన పనులను,పదేళ్ల అధికారంలో చేసిన సంక్షేమ పథకాలు,మళ్ళీ గెలిస్తే ప్రజలకు ఏం చేస్తారో చెప్పుకోవాలి కానీ,ఇలా అధికారంలో ఉన్న పార్టీ పై బురద జల్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పదేళ్లలో టిఆర్ఎస్ చేయలేని అనేక సంక్షేమ పథకాలను కేవలం 16 నెలల్లోనే తాము చేసి చూపించామని గుర్తు చేశారు.గృహజ్యోతి,సన్న బియ్యం పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఏకకాలంలో రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలు కనబడటం లేదా అని ప్రశ్నించారు.రామగుండంలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా కేసీఆర్ తో పాటు గులాబీ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని,లేని పక్షంలో రానున్న ఎన్నికలలో గులాబీ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు బొంతల రాజేష్,సింహాచలం,నాయిని ఓదెలు,బొమ్మక రాజేష్,తౌటం సతీష్,దూళికట్ట సతీష్,దాసరి విజయ్,మాలెం మధు,గుండేటి శంకర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో వివక్ష తగదు

**ఇందిరమ్మ కమిటీ పేరుతో సామన్యులకు శటగోపం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వకపోతే మండల కార్యాలయం ముట్టడి చేస్తాం**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో వివక్ష చూపెడుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆద్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమ్మిరెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో ఇందిరమ్మ కమిటీ పేరుతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ కేవలం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రేసు నాయకులకు సిఫారసు చేసిన జాభితానే అధికారులు సర్వే చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ ఇండ్లు మంజూరు చేస్తామని చేసిన వాగ్దానం రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో ఏ ఒక్క ఇల్లు మంజూరు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీని నమ్మి సామాన్య ప్రజలు ఇల్లు వస్తుందని ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అలాంటి సామాన్యులను సంవత్సర కాలంగా ఊరిస్తూ తీర ఇడ్లు ఇచ్చే సమయానికి సవ లక్ష కొర్రీలు పెడుతూ వారి ఆశలపై నీళు చల్లుతుందని పెర్కొన్నారు. కొలతల సాకుతో సైతం సామాన్యులకు ఇండ్లను దూరం చేసే దూరం చేస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే చేసినప్పుడే అధికారులు తప్పులు తడకగా జాభితా తయారు చేశారని గతంలో గ్రామసభలలో ప్రజలు నిలదీయడంతో సవరించి మళ్ళీ గ్రామసభలు పెడతామని ఇప్పటివరకు గ్రామ సభలు పెట్టలేదని అర్హులైన వారిని కూడా ఎల్ 1 జాబితాలో కాకుండా ఎల్ 2, ఎల్ 3 జాబితాలో చేర్చి అర్హులు లబ్ది పొందకుండా చేశారని, అధికారులు కూడా కాంగ్రెస్ నాయకుల కనుసన్నాలో నివేదికలు తయారు చేసి పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని లేని పక్షంలో మండలంలోని అర్హులైన లబ్ధిదారులతో పెద్ద ఎత్తున మండల కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల రాములు, దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, చెర్ల శ్రీనివాస్, గూళ్ళ రాజు, గుర్రం శ్రీనివాస్, అమరగొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కోసం మున్సిపల్ ఆఫీస్ పై నిరసన తెలిపిన దివ్యాంగుడు

**జమ్మికుంట, ఏప్రిల్29( ప్రజాజ్యోతి):**




ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అర్హులైన నిరుపేదలకు రాలేదని జమ్మికుంట మున్సిపల్ ఆఫీస్ పైకి ఎక్కి ఆబాది జమ్మికుంటకు చెందిన దొగ్గడి కోటేశ్వర్ నిరసన వ్యక్తం చేశారు.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తలు వారి అనుచరులకు, బంధు మిత్రులకు పేర్లు రాసుకున్నారని అర్హులైన దివ్యాంగులకు, నిరుపేదలకు న్యాయం చేయలేదని, అనర్హుల లిస్టును సమర్థిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని విమర్శించాడు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం పేరు మార్చి తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లుగా మార్చడం తప్పు పడుతున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుని మార్చి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుగా ఏర్పాటు చేయాలని కోరారు లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ముందు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు.

## జిల్లా విద్యాధికారిని బెదిరించడం హేయమైన చర్య

**వైద్యులు,నాయకుల వైఖరి సిగ్గుచేటు**

**ఎం ఎల్ ఎఫ్ అధ్యక్షులు జూపాక**




**గోదావరిఖని , ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**
గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో తనిఖీకి వచ్చిన డీఎంహెచ్ఓ అన్నా ప్రసన్న కుమారి ని బెదిరింపులకు గురి చేయడం సిగ్గుచేటని మాదిగ లాయర్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు మండిపడ్డారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రైవేటు ఆసుపత్రిలో అనుమతి లేకుండా లింగ నిర్ధారణకు సంబంధించిన స్కానింగ్ చేస్తున్నారని ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆస్పత్రి ని తనిఖీ చేశారని,ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది అధికారిని తప్పుదోవ పట్టించడం సుమారు నాలుగు గంటల పాటు ఆమెను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.దళిత మహిళ అధికారిని అని కూడా చూడకుండా బెదిరింపులకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.ఈ విషయంలో స్థానిక వైద్యులు,పలువురు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని బెదిరింపులకు పాల్పడడం లో ఆంతర్యం ఏమిటని జూపాక ప్రశ్నించారు.ఎమ్మెల్యే అనుచరులు కూడా ఘటనలో పాలుపంచుకున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని బాధ్యులపై తగిన చర్యలు చేపట్టాలని,ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా చూడాలని జూపాక వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. అనుమతులు లేకుండా స్కానింగ్ నిర్వహిస్తున్న సెంటర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు పెరుక మనోహర్,పులిపాక ప్రవీణ్,ఇరుగురాళ్ల సంతోష్,గాజుల రాజకుమార్, కాదాసి శేఖర్ పాల్గొన్నారు.

## కంప్యూటర్ కోర్స్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

**జమ్మికుంట, ఏప్రిల్29 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో రెండు నెలలుగా కంప్యూటర్ విభాగం నిర్వహించిన కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సులు ఎంఎస్ ఎక్సెల్,ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్లలో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 65 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ అధ్యాపక బృందం చే సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి నిత్యం నేర్చుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అకాడమిక్స్ తో పాటుగా కంప్యూటర్ కోర్స్ లలో నైపుణ్యం పెంచుకున్న , విద్యార్థిని విద్యార్థులు జీవితంలో త్వరగా ఉన్నత శిఖరాలను చేరుకుంటారని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ..ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, కంప్యూటర్ విభాగం ఇంచార్జ్ వి కిరణ్ కుమార్, టి ఎస్ కే సి కోఆర్డినేటర్ ఉమా కిరణ్, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల, రాజుకుమార్, కంప్యూటర్ అధ్యాపకులు డాక్టర్ సుష్మ,డాక్టర్ రవి ప్రకాష్ రావు, ఎస్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు..




## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన జిల్లా కలెక్టర్ కొయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్-29:** పెద్దపెల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన జస్టిస్ సునీతా కుంచాల ను మంగళవారం జిల్లా కోర్టు లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అదేలా చూడాలి

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని , ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అదేలా చూడాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి,అంతర్గాం మండలాలకు చెందిన గ్రామ అధ్యక్షులతో గూగుల్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల పురోగతి,ప్రజల సమస్యలతో పాటు ఇతర అంశాలపై ఎంపీటీసీలు,సర్పంచులు,గ్రామస్థాయి నాయకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడైన పేదవాడికి నివాస గృహం లభించాలని,ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కరి కూడా మినహాయించకుండా నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి మంజూరు కావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామస్థాయికి చేరాలని,పాలకుర్తి మండలాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఉగ్రవాదులను భారత్ కు అప్పగించాలి

**పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలి**

**సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి**



**గోదావరిఖని , ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)** ఇటీవలే కాశ్మీర్ లో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను పాకిస్తాన్ భారతదేశానికి అప్పగించాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిటి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పాకిస్తాన్ భారత సార్వభౌమాధికారాన్ని ప్రశ్నిస్తుందని మండిపడ్డారు.దేశంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని ఉగ్రవాదులు సామాన్యులపై తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంలో కుల,మతాలకు,పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ప్రధాని మోడీ వెంట ఉండాలని విజ్ఞప్తి చేశారు.ప్రధాని ఏ నిర్ణయం తీసుకున్న యావత్తు జాతి కట్టుబడి ఉంటుందన్నారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గంట సత్తయ్య,లక్ష్మీపతి,సత్యనారాయణ, రామచంద్ర రావు,జైహింద్,ఆగమరెడ్డి,రఘుపతి రెడ్డి,ప్రకాష్ రెడ్డి,నారాయణ చారి,వేపూరి రాములు గౌడ్,ఎల్ల గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్

# బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**డిఆర్ఓ కు వినతిపత్రం ఇచ్చిన బీసీ సంఘం నాయకులు**

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)** గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్తే జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున డిఆర్ఓ వెంకటేశ్వర్లు కు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేసి కోరారు.కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను వేధించరాదని, ఫీజులు కట్టాలని ఒత్తిడి తీసుకురావద్దని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 80 కోట్ల పైచిలుకు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి విద్యార్థులను పై చదువులకు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఒకవైపు ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తు పేద విద్యార్థులు చదువుకుంటున్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కీములను ఎత్తివేసే కుట్ర చేస్తున్నట్టు కనబడుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా విద్యకు అధిక నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్నటువంటి మొత్తం బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అను మాస నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బెల్లం నరేందర్, నల్లగొని శ్రీనివాస్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి...

**రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 29, (ప్రజాజ్యోతి)** వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని పేర్కొన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీసీఎల్ ఏ.డి.ఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసీపి మాధవి, అగ్నిమాపక డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్నకొండలో చలివేంద్రం ఏర్పాటు...

**చొప్పదండి, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండగ్రామంలోమంగళవారం గ్రామ ప్రజలు, యువత అందరూ కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మచ్చ రమేష్,గడ్డం తిరుపతి రెడ్డి, తాళ్లపెల్లి రవి,చాతర్ల శ్రీనివాస్, ఎనగందుల వేణు,గోపు వెంకట్ రెడ్డి,పిట్ట మనోహర్, సోమిడి అనిల్, పూసల మహేష్,తమ్మిడిలచ్చయ్య, ఇరుకుల్ల శంకర్, వాసుదేవ్,కుక్కలబాబు,గర్శకుర్తి లచ్చయ్య,దామెర మధుసూదన్ రెడ్డి,నాయిని కాంతయ్య, మొదుంపెల్లి అజిత్,పసుల అనిల్,రాపర్తి రాజు, గర్శకుర్తి సునీత, మోదుంపెల్లి ఉదయ్,సొమిడి అరుణ్,కుక్కలకృపాకర్,అజయ్,తమ్మడి లక్ష్మణ్,తాళ్లపెల్లి కొమురయ్య, తమ్మడి శంకర్,అవుసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోనరావుపేట:ఏప్రిల్.(ప్రజా జ్యోతి)**
మండలంలోని నిజామాబాద్ గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న విప్ కలెక్టర్ భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు కోనరావుపేట మండలం నిజామాబాద్ రైతువేదికలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడాతూ భూ భారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర మంత్రుల సమక్షంలో చట్టం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు గతంలో అసైన్ మెంట్ కమిటి ఉండేదని ధరణి చట్టం తో దానిని తొలగించారని వివరించారు ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొ%శీ%దించారని విమర్శించారు తాత ముత్తాతలు కొన్న భూమములును ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేసారు ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే సిలిండర్ సరఫరా చేయడం జరిగింధని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని కార్యక్రమలను అమలు చేసుకోవాలనీ త్వరలోనే వాటిని అమలు పరుస్తామని యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు.దీని ద్వార సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, తహసిల్దార్ వరలక్ష్మి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆయా శాఖల అధికారులు,సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పంటల బీమా పునరుద్ధరణకు కసరత్తు

**- వానాకాలం నుంచి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన**

**- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం - రైతుల్లో చిగురిస్తున్న ఆశలు**



**వాంకిడి, ఏప్రిల్ 29:** రాష్ట్రంలో రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం తాజాగా పంటల బీమా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సందర్భంగా పంట బీమా అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో దాన్ని నెరవేర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత బుధవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంటల బీమా కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో రైతులు సంతోషిస్తు న్నారు. వ్యవసాయం పూర్తిగా ప్రకృతి మీదే ఆధారపడి ఉండటం తో బీమా తప్పనిసరిగా భావిస్తున్నారు. సాంకేతిక ఆధారంగా పంటల దిగుబడి అంచనాల రూపకల్పన, నష్టం జరిగే ప్రాంతాల వర్గీకరణ తయారీకి అధికారులు సిద్ధమయ్యారు. సాధారణంగా వానాకాలంలో సాగుచేసే పంటలకు బీమా ఉంటుంది. కానీ ప్రస్తుతం వానాకాలం, యాసంగిలో సాగుచేసే అన్నిరకాల ప్రధాన పంటలకు బీమా వర్తించేలా ప్రణాళిక రచిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకం అమలుతో 2018 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంటల బీమాను నిలిపివేసింది. దీంతో ఆరేళ్లుగా రైతులు పలురకాలుగా నష్టపోయారు. ఏటా ఏదో ఒక విధంగా రైతులకు నష్టం జరుగుతూనే ఉంది.

**- ప్రకృతి విపత్తుల ప్రభావం...**

జిల్లాలోని 15 మండలాల పరిధిలో ఏటా వానాకాలం, యాసంగి సీజన్‌లో 4.46 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో వానాకాలంలో 4.45 లక్షల ఎకరాలు, యాసంగిలో 41వేల ఎకరాలు వివిధ పంటలను సాగు చేస్తున్నారు. అటు వానాకాలం, ఇటు యాసంగిలో ఏదో ఒక కారణంతో పంటల దిగుబడి తగ్గుతూనే ఉంది. కొన్ని రకాల పంటలకు కనీసం పెట్టుబడి కూడా చేతికందడంలేదు. జిల్లాలో నీటి వనరుల శాతం తక్కువే. దీనికి తోడు ప్రకృతి విపత్తులు రైతులపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఫసల్ బీమా అమలు జిల్లా రైతులకు ప్రయోజనాన్ని చేకూర్చనుంది. బీమా ప్రీమియం చెల్లింపులోనూ రైతుకు భారాన్ని తగ్గించేలా చూస్తున్నారు 1.5 నుంచి రెండు శాతం వరకు ప్రీమియం చెల్లిస్తే మిగితా శాతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**- ఎనిమిదేళ్లుగా నిర్లక్ష్యమే....**

పంట బీమా పథకం రాష్ట్రంలో 2018 నుంచి అమలుకు నోచుకోవడంలేదు. దీంతో పంటలు నష్టపోయిన రైతన్నలకు ఎలాంటి బీమా పరిహారం అందడంలేదు. గతంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల్లో కొంతమందికి మాత్రమే పదిరూపాయలు చెల్లించి చేతులు దులుపుకున్నారు. చాలా మందికి నష్టపరిహారం అందక ఆర్థిక కష్టాలు పడిన దాఖలాలు ఉన్నాయి. అలాకాకుండా బీమా పథకాలను అమలు చేస్తే ప్రీమియం చెల్లించిన అన్నదాతలకు నష్టపరిహారం అందించే అవకాశం ఉంటుందని బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**- అమలైతే ఎంతో ఊరట...**

అతి, అనావృష్టితో పంటలు దెబ్బతిని రైతన్నలు అర్థికంగా నష్టపోతున్న ఘటనలు తరుచూ చూస్తునే ఉన్నాం. నీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోయినా, అకాల వర్షాలతో నీట మునిగినా, వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్నా, వన్యప్రాణుల దాడులతో పంటలు ధ్వంసమైనా, భారీఎత్తున తెగుళ్లు సోకినా బీమా పథకం రక్షణ కవచంలా పనిచేస్తుంది. పంట నష్టపోయిన ఇలాంటి సందర్భాల్లో అన్నదాతలకు బీమా ఎంతో ఊరట కలిగిస్తుంది. తక్కువ ప్రీమియం చెల్లించడం ద్వారా రైతులకు భరోసా కల్పించినట్లు అవుతుంది. ఎంతో ప్రాముఖ్యం గల బీమా పథకాన్ని నిర్లక్ష్యం చేకుండా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

## తూకం వేసిన ధాన్యాన్ని తొందరగా తరలించాలి

### మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి : ప్రభుత్వ విప్

**కోనరావుపేట:ఏప్రిల్.29(ప్రజా జ్యోతి)**



తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో హమాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటితోపాటు అన్ని వసతులు కల్పించాలని సూచించారు

**స్వయంగా నీటి రుచిని చూసిన విప్ కలెక్టర్**

మండలం లోని మర్తన్నపేట,(గొల్లపల్లి )గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కలెక్టర్ గ్రామస్తులతో మిషన్ భగీరథ నీరు సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు

## నిరుపేదలకు ఆర్థిక సహాయం



**కొనరావుపేట: ఏప్రిల్.29(ప్రజాజ్యోతి)**
మండలంలోని కనగర్తి గ్రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు 1000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఈఓ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సహాయం అందించేందుకు తమ సంస్థ ఏర్పాటు చేశామన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా మొదటి విడతలో నిత్యవసర సరుకులు అందిస్తున్నామని రెండో విడతలో ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాల్లో తమ కార్యకలాపాలు కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జంగిటి సాగర్ సింగం సురేష్ దడిగ తిరుపతి బత్తుల రవి బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 29, ( ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో విలేకరుల సమావేశం.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ బ్రహ్మాండంగా విజయవంతం అయిందన్నారు.25 సంవత్సరాల రజతోత్సవ సభ కు భారీ ఎత్తున హాజరైన విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు, లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.సభకు ఎన్ని ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించినా సభను సూపర్ డూపర్ సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పైన, అలాగే ముఖ్యమంత్రి వ్యతిరేకంగా విధానాలపై విసిగిపోయి, కెసిఆర్ పై అభిమానం తో సభకు లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు.బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల అడుగు పెట్టిన సందర్భంగా రజతోత్సవ సభను నిర్వహించామని,ఈ రజతోత్సవ వేడుకలు సంవత్సర కాలం జరపాలనే ది కేసిఆర్ ఆలోచనన్నారు.